ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పాలనలో పారదర్శకతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. బిఆర్ఎస్ హయాంలో విద్యుత్ రంగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై నియమించబడ్డ విచారణ కమీషన్ కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి తమ పదవికి రాజీనామ చేశారు.
3. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు మహిళా శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రిటైర్మెంట్ ప్యాకేజి ప్రకటించారు.
4. కాంగ్రెస్ లో చేరిన 10 మంది తమ పార్టీ శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు.
5. తెలంగాణలో వచ్చే ఐదు రోజులు అక్కడక్కడా కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## CM-CONFERENCE

పారదర్శకంగా ప్రజాహిత పాలన అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతంతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో ఈ రోజు జరిగిన 33 జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్ ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలు మంత్రులు రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, త దితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయ ఒత్తిళ్లు, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను చివరి లబ్ధిదారుల వరకు చేరవేసే కీలక బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్లు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు , హాస్టళ్లు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని , తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు పిల్లల భవిష్యత్తును నిర్దేశించే విద్యా వ్యవస్థను సమర్థంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలని అధికారులను కోరారు.

**MSL**

**JUSTICE REDDY:**

బిఆర్ఎస్ హయాంలో విద్యుత్ రంగంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై నియమించిన విచారణ సంఘానికి నేతృత్వం వహిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి ఈరోజు పదవికి రాజీనామా చేశారు. జస్టిస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేయడంతో ఆయన నిష్పాక్షికతపై సందేహాలు కలిగాయన్న అంశంపై సుప్రీంకోర్టు మౌఖికంగా అసమ్మతి వ్యక్తం చేయడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో బిఆర్ఎస్ అక్రమాలకు పాల్పడిందని వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొక పేరు సూచించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు దాఖలు చేసిన అభ్యర్థనను విచారిస్తున్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుత ఛైర్మన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ కేసుకు సంబంధించి అభిప్రాయాలు వ్యక్తం చేయడం తగినది కాదని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. మీడియా కమిషన్ విచారణాంశాలపై తమకు తోచిన అంశాలను ప్రచురిస్తున్నందున విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జస్టిస్ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**DESK**

**రేవంత్ రెడ్డి**

రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి 2 లక్షల రూపాయల పంట రుణమాఫి చేస్తామని, కేవలం రైతు కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబందన పెట్టామని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

పిఎన్

**రుణమాఫీ**

ఈనెల 18వ తేదిన లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 18వ తేదిన సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బును జమ చేస్తామని తెలిపింది. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో జరిగే సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

పిఎన్

**బస్ సౌకర్యం గద్వాల్**

గ్రామీణ ప్రాంతాలకు బస్ సౌకర్యం కల్పించాలని గద్వాల్ జిల్లా RTC డిపో మేనేజర్ మంజులకు గద్వాల్ బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రాక ప్రజలు , ముఖ్యంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాలన్నింటిని పరిగణలలోకి తీసుకొని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

పిటిసి, గద్వాల

**ETELA RAJENDER:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని బిజెపి సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్ ఆరోపించారు. హైదరాబాద్ లో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రైతుల పట్ల సానుభూతి చూపని ఏ ప్రభుత్వము మన జాలదని అన్నారు. రుణమాఫీ కి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను చూస్తుంటే కాంగ్రెస్ విశ్వసనీయతను కోల్పోయినట్లు స్పష్టమవుతోందని రాజేందర్ చెప్పారు. మార్గదర్శకాలు రైతులను తప్పుదోయపట్టించేలా ఉన్నాయని ఆయన అన్నారు.

MSL

**NVSS PRABHAKAR:**

విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులకు అనేక రకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం  వాటి అమలులో మాత్రం వెనకడుగు వేస్తోందని  బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆరోపించారు. హైదరాబాద్ లోని BJP రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ...  రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ లను ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు నిలిచి పోయాయన్నారు.  రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

PN

**ANGAWADI:**

అంగన్వాడీ ఉపాధ్యాయులు, సహాయకుల పదవీ విరమణ ప్యాకేజిని ఈరోజు మాహిళా శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. టీచర్లకు 2 లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ పరిధిలోని రహమత్ నగర్ లో జరిగిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో మాట్లాడుతూ... పదవీ విరమణ ప్యాకేజిని ఆర్థిక శాఖ ఆమోదించిందని, మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి తెలిపారు. కార్పోరేట్

డే కేర్ కేంద్రాల తరహాలో ప్రభుత్వం అంగన్వాడిలను అభివృద్ధి పరుస్తున్నదని, వారి పిల్లలను అంగన్వాడీల్లో చేర్చేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PTC, HYD

**BRS SPEAKER:**

తమ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన 10 మంది శాసనసభ్యులను తక్షణం అనర్హులుగా చేయాలని బిఆర్ఎస్ పార్టీ స్పీకర్ గడ్డం ప్రసాద కుమార్ ను కోరింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు నేతృత్వంలోని బిఆర్ఎస్ నాయకుల బృందం ఈరోజు స్పీకర్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించింది. అనంతరం తారక రామారావు విలేకరులతో మాట్లాడుతూ... పార్టీ మార్పిడి నిరోధక చట్టం ప్రకారం కాంగ్రెస్ లో చేరిన తమ పార్టీ సభ్యులను అనర్హులుగా చేయాలని డిమాండ్ చేశారు.

IANS

**WEATHER:**

తెలంగాణలోని కొన్ని చోట్ల వచ్చే ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో రాగల 2 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం జిల్లాల్లో రాగల మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఈరోజు విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవవచ్చునని పేర్కొంది.

**PN**

**టీబీ అవగాహన**

పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు టీబీ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని , పరిశ్రమలు తగిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. "ఐ యాం ఫర్ టీబీ " ప్రాజెక్టులో భాగంగా టీబీ అలర్ట్ ఇండియా వారు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... టీబీ నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవడం వలన చాలా కుటుంబాల ను రక్షించిన వార మవుతామని అన్నారు. జిల్లా టీబీ నివారణ అధికారి ణి డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ ... పరిశ్రమలలో పనిచేస్తున్న వారందరూ ఒక చోట ఉండి పనిచేయడం వలన టీబీ ఒకరి నుండి మరొకరికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**మఖ్దూం మొహియుద్దీన్**

అద్భుతమైన ఉర్దూ కవిత్వాన్ని వెలువరించిన కవుల్లో మఖ్దూం మొహియుద్దీన్ మొదటి వరుసలో నిలుస్తారని ప్రముఖ కవి , విమర్శకులు డా.అమ్మంగి వేణుగోపాల్ అన్నారు. హైదరాబాదులోని సిటీకళాశాలలో ఈరోజు మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ పురస్కారాన్ని డా.అమ్మంగి వేణుగోపాల్ స్వీకరించారు. మఖ్దూం మొహియుద్దీన్ జాతీయ పురస్కారాన్ని పొందిన డా. అమ్మంగి వేణుగోపాల్ సాహిత్యరంగంలో గణనీయమైన కృషి చేశారని విశిష్ట అతిథి డా. ముదిగంటి సుజాతారెడ్డి అన్నారు. సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాలభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాదు బుక్ ఫెయిర్ అధ్యక్షులు డా. యాకూబ్, ప్రముఖ కవి డా. ఏనుగు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

PN

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 16th JULY, 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**ANGANWADI:** State Woman and Child Welfare Minister Seethakka announced a retirement package for Anganwadi teachers and helpers today. Anganwadi teachers will receive 2 lakh rupees and helpers 1 lakh rupees as part of the package.